భూపాలపల్లి రూరల్ : యోగా చేస్తున్న కలెక్టర్ రాహుల్ శర్మ

ములుగులో మాట్లాడుతున్న కలెక్టర్ టీఎస్ దివాకర

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

- **ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లు టీఎస్ దివాకర, రాహుల్ శర్మ**
- **ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం**

ములుగురూరల్/భూపాలపల్లి రూరల్, జూన్ 21 : యోగాతో ఆయుషు పెరగడమే కాకుండా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లు టీఎస్ దివాకర, రాహుల్‌శర్మ అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు గిరిజన భవనంలో, భూపాలపల్లి పట్టణంలోని ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన యోగా వేడుకల్లో కలెక్టర్లు పాల్గొని అధికారులతో కలిసి యోగాసనాలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ శారీరక, మానసిక, ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరూ యోగా చేయాలని సూచించారు. అనంతరం యోగాసనాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ములుగులో యోగా జిల్లా ప్రోగ్రామ్ ఇన్‌చార్జి డాక్టర్ లీచంద్ర, డాక్టర్ సంధ్య, యోగా శిక్షకులు శివకృష్ణ, హరిత, మానస, లయ, ప్రియాంక, గిరివర్ధన్ పాల్గొన్నారు. అదే విధంగా ములుగు ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన యోగా దినోత్సవ వేడుకల్లో అదనపు ఎస్పీ సదానందం, డీఎస్పీ రవీందర్ పోలీస్ సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూర్యచంద్రకళ, న్యాయమూర్తులు జ్యోత్స్నా, కన్నయ్యలాల్, న్యాయవాదులు పాల్గొన్నారు. ములుగులోని ప్రైవేట్ పాఠశాలలో జరిగిన వేడుకల్లో సీఐ సురేశ్, ఎస్సై వెంకటేశ్వర్‌రావు, జాకారం సోషల్ వెల్ఫేర్‌లో జరిగిన యోగా వేడుకల్లో ఎస్సై మహేశ్ విద్యార్థులు పాల్గొన్నారు. భూపాలపల్లిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, ఆయుష్ వైద్యులు డాక్టర్ తనూజారాణి, డీపీవో వీరభద్రయ్య, డీఎస్పీ సంపత్‌రావు, ఈడీఎం శ్రీకాంత్ పాల్గొన్నారు.

మండలాల్లో యోగా వేడుకలు..

గోవిందరావుపేట/మహదేవపూర్ (కాళేశ్వరం)/ పలిమెల/ఏటూరునాగారం/మంగపేట/మొగుళ్లపల్లి/మల్హార్/వాజేడు /వెంకటాపురం(నూగూరు)/కృష్ణకాలనీ/గణపురం/కాటారం/కన్నాయిగూడెం, జూన్ 21 : అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను శనివారం ఆయా మండలాల్లో ఘనంగా నిర్వహించారు. గోవిందరావుపేట మండలంలోని 5వ బెటాలియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా వేడుకల్లో పోలీస్ కమాండెంట్ సుబ్రమణ్యం, వైద్యాధికారి చంద్రకాంత్, అసిస్టెంట్ కమాండెంట్ అనిల్ కుమార్, ఆర్ఐలు స్వామి, వెంకటేశ్వర్లు, సాయిబాబు, భాస్కర్, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు. మహదేవపూర్ (కాళేశ్వరం) మండల పరిషత్ కార్యాలయ సమీపంలోని బీఆర్ అంబేద్కర్ పార్కు లో శ్రీపరివార్ ఆధ్వర్యంలో యోగాసనాలు వేసి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో ప్రసాద్, జీపీ కార్యదర్శులు పాల్గొన్నారు. పలిమెల కేజీబీవీలో ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో విద్యార్థినులతో కలిసి వైద్య శాఖ అధికారులు యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రకాశ్‌రెడ్డి, వైద్యుడు శరత్, ఏపీవో శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఏటూరునాగారం మండలంలోని కొమురంభీం స్టేడియం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రామన్నగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. యోగా గురువు ఎర్రంకాని రాంబాబు, ఏఎస్సీ శివం ఉపాధ్యాయ, ఐటీడీఏ ఏపీవో వసంతరావు, సీఐ శ్రీనివాస్, ఎస్సై రాజకుమార్, డాక్టర్ వరప్రసాద్‌రావు, గండపల్లి సత్యం, పొదెం కృష్ణప్రసాద్, ఎంఈవో కొయ్యడ మల్లయ్య, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రేణుక పాల్గొన్నారు. మంగపేటలో ఎస్సై టీవీఆర్ సూరి స్టేషన్ ఆవరణలో పోలీసు సిబ్బందితో యోగాసనాలు వేయించారు. మొగుళ్లపల్లి మండలంలో నిర్వహించిన యోగా వేడుకల్లో చిట్యాల సీఐ డీ మల్లేశ్, ఎస్సై అశోక్, ఎంజేపీ, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్ శారద, తాళ్లపల్లి రాకేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మల్హార్ మండలంలోని తాడిచెర్ల ఉపరితల గని ప్రాజెక్టు ఆవరణలో ప్రాజెక్టు వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అధికారులు, ఉద్యోగులతో యోగాసానాలు వేయించారు. కార్యక్రమంలో సీనియర్ జనరల్ మేనేజర్ కేఎస్ఎన్ మూర్తి, మేనేజర్ శ్రీనివాస్, డీజీఎం రమేశ్‌బాబు పాల్గొన్నారు. వాజేడులో ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్, ఎంఈవో తేజావత్ వెంకటేశ్వరరావు, హెచ్ఏం సోయం ఆనందరావు, ఉపాధ్యాయులు స్వరూప్‌సింగ్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి సింగరేణి ఆధ్వర్యంలో అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లలోని ఉద్యోగులతో కలిసి స్థానిక మైన్స్ రెస్క్యూ స్టేషన్‌లో సింగరేణి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏ రాజేశ్వర్‌రెడ్డి యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. యోగా ఇన్‌స్ట్రక్టర్స్ ఆంజనేయులు, పర్శ శ్రీనివాస్, ప్రవీణ్, సేవా అధ్యక్షురాలు సునీతారాజేశ్వర్‌రెడ్డి, ఎస్ వోటు జీఎం కవీంద్ర, ఏరియా అధికార ప్రతినిధి కే మారుతి, ఏజీఎం జ్యోతి, ఏరియా రక్షణ అధికారి జీఎల్ ప్రసాద్, డీజీఎం సివిల్ రవి కుమార్, సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేశ్, ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షులు మధుకర్‌రెడ్డి పాల్గొన్నారు.

గణపురం మండల కేంద్రంలోని ఆదర్శ మోడల్ పాఠశాల, ప్రొబెల్ మోడల్ హైస్కూల్, శ్రీనారాయణ హై స్కూల్, చేల్పూర్‌లోని ఎంజీఎం హైస్కూల్లో శనివారం యోగా డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఓసీ-3, యూజీ సింగరేణి అధికారులు, కార్మికులు యోగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రొబెల్ మోడల్ హై స్కూల్ విద్యార్థిని బుడిమే అనన్య యోగా విన్యాసాలు చేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్లు గ్యాదంగి సతీశ్, చారి, పబ్బా శంకర్, యాదగిరి, జగన్ పాల్గొన్నారు. కాటారం ఆదర్శ విద్యాలయంలో జరిగిన యోగా వేడుకల్లో కాటారం డీఎస్పీ సూర్యనారాయణ విద్యార్థులు, ప్రజలతో కలిసి యోగాసనాలు వేశారు. మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, నాయకులు, యోగా సాధకులు కుమార్, వనిత, రవీందర్‌రావు, బీజేపీ నాయకులు భాస్కర్‌రెడ్డి, పాగె రంజిత్, దుర్గం తిరుపతి, జిల్లెల శ్రీశైలం, మల్లారెడ్డి, రవి, అర్జయ్య పాల్గొన్నారు. కన్నాయిగూడెంలోని పీహెచ్‌సీలో వైద్యుడు అభినవ్ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు జరిపారు. హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఏఎన్ఎం కవిత, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : చల్వాయి 5వ బెటాలియన్‌లో ..

గణపురం : అంతర్జాతీయ యోగా డేలో పాల్గొన్న విద్యార్థులు

కృష్ణకాలనీ : ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సిబ్బంది

ఏటూరునాగారం : వర్ధంతిలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

సార్‌కు ఘన నివాళి

ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి

కృష్ణ కాలనీ/మల్హార్/మహదేవపూర్/ఏటూరునాగారం/వెంకటాపూర్/మల్లంపల్లి/మంగపేట, జూన్ 21 : ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో శనివారం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సార్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భూపాలపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, మున్సిపల్ కార్యాలయ అధికారులు, సిబ్బందితో కలిసి సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మల్హార్ మండలంలో జయశంకర్ భూపాలపల్లి జాతీయ బీసీ సంఘం జిల్లా ఇన్‌చార్జి విజయగిరి సమ్మయ్య, టీయూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలోజు సత్యనారాయణ, బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు తాజోద్దీన్, కోఆప్షన్ మాజీ సభ్యుడు కలిముద్దీన్, ముడితనపల్లి ప్రభాకర్, సారయ్య, షేక్ చాంద్‌పాషా, లకావత్ సవేందర్, బోయిని రాజయ్య యాదవ్, గడ్డం ప్రేమ్ పాల్గొన్నారు. మహదేవపూర్ మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ బన్సోడా రాణి భాయి, మాజీ జడ్పీటీసీ గుడాల అరుణ, మాజీ సర్పంచ్ శ్రీపతి బాబు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు ఎండీ అయుబొద్దీన్, కలికోట దేవేందర్, ప్రభాకర్, పోత రమేశ్, రామన్‌రావు, ప్రకాశ్ పాల్గొన్నారు. ఏటూరునాగారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సార్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ మండలశాఖ అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్, నాయకులు తుమ్మ మల్లారెడ్డి, నూతి కృష్ణమూర్తి, తాడూరి రఘు, ఖాజాపాషా, సప్పిడి రాంనర్సయ్య, కాళ్ల రామకృష్ణ, జాడి భోజారావు, కుమ్మరి చంద్రబాబు, వావిలాల కిశోర్, బాస శరత్, వావిలాల ముత్తయ్య, కట్యూరి రాఖీ, కావిరి చిన్నికృష్ణ, కన్నెబోయిన రాజు, దేపాక శ్రీరాములు, బట్టు రమేశ్, మందపల్లి చంద్రం, ఈసం స్వరూప పాల్గొన్నారు. వెంకటాపూర్ మండలకేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గోవిందనాయక్, నాయకులు గైనా అశోక్, భద్రయ్య, ప్రభాకర్‌రావు, శ్రీనివాస్, రాజేందర్, యాదగిరి, దేవేందర్, జహీర్‌పాషా, మహేందర్, రవి, రమేశ్ పాల్గొన్నారు. మల్లంపల్లి మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు సార్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్, నాయకులు మాచర్ల ప్రభాకర్, బత్తోజు ద్రోణాచారి, చీదర సంతోశ్, నారోజు హరినాథ్, చిట్టిరెడ్డి మల్లారెడ్డి, మొర్రి రాజు, చోటుమహ్మద్ పాల్గొన్నారు. మంగపేట మండల కేంద్రంలోని తెలంగాణ సెంటర్‌లో ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు గులగట్టు సంజీవ్, ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షుడు గాదె శ్రీనివాసాచారి, పప్ప వెంకట్‌రెడ్డి, చిలకమర్రి రాజేందర్, కుర్బాన్ అలీ, ఈదునూరి రవీందర్, చీకుర్తి సుధాకర్, బీసా సాంబయ్య, మలికంటి శంకర్, కుంట ఏడుకొండలు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ
గారెపల్లి శాఖ
గారెపల్లి, కటారం మండలం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా-505503.

బంగారు ఆభరణాల బహిరంగ వేలం ప్రకటన

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గారెపల్లి శాఖ** ఆవరణలో **11-07-2025న సాయంత్రం 4.00 గంటలకు** దిగువ తెలిపిన గడువు మీరిన/ఎన్‌పిఏ బంగారు రుణ ఖాతాలతో బ్యాంకుకు తనఖా పెట్టిన బంగారు ఆభరణాలను బహిరంగ వేలం ద్వారా విక్రయించబడును. రుణ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నవి:

బంగారు రుణ ఖాతా నెం.	రుణగ్రహీత పేరు	స్థూల బరువు
285816540000707	శ్రీమతి గోరింటల జ్యోతి తండ్రి జి.తిరుపతి, ఇం.నెం.22-10-18/32, తోటవాడ, గారెపల్లి, కటారం (మం), జయశంకర్ భూపాలపల్లి జిల్లా-505503	9.60 గ్రాములు

ఆసక్తి గల వ్యక్తులు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గారెపల్లి శాఖ** పేరున రూ. 10,000/-లను DD/NEFT (తిరిగి చెల్లించబడును) రూపములో బయానాగా చెల్లించి వేలములో పాల్గొనవలెను. ఏ కారణము తెలుపకుండా వేలము అంగీకరించు/తిరస్కరించు/వాయిదా వేయు/రద్దు చేయు హక్కు బ్రాంచ్ మేనేజర్‌కు కలదు.
సం/- బ్రాంచ్ మేనేజర్

క్రీడలతో ఉన్నత స్థాయి

ములుగురూరల్, జూన్ 21 : విద్యార్థులకు క్రీడలతో ఉన్నత స్థాయి లభిస్తుందని అదనపు కలెక్టర్ మహేందర్‌జీ అన్నారు. జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ఒలింపిక్ రన్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఒలింపిక్ క్రీడల్లో పాల్గొనడం ప్రతి క్రీడాకారుడి ఆశయమని, చదువుతోపాటు విద్యార్థులకు క్రీడలు ఎంతో దోహదపడుతాయని అన్నారు. క్రీడల అధికారి సర్దార్‌సింగ్, కలెక్టరేట్ ఏవో రాజ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో మహిళ బ్యాగు అపహరణ?

ములుగురూరల్, జూన్ 21 : ములుగు పరిసర ప్రాంతానికి చెందిన మహిళ హనుమకొండకు వెళ్లేందుకు ములుగు బస్టాండ్‌లో పక్కన బ్యాగు పెట్టి బస్సు కోసం వేచి చూస్తున్నది. ఈ క్రమంలో గుర్తు తెలియని వ్యక్తి సదరు బ్యాగును తీసుకెళ్లినట్లు తెలిసింది. బ్యాగులో బ్యాగులో విలువైన వస్తువులు ఉన్నాయని పోలీసులను ఆశ్రయించినట్లు సమాచారం.

ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్‌కు అన్యాయం చేయొద్దు

కృష్ణ కాలనీ, జూన్ 21 : భూపాలపల్లి ఏరియాలోని సింగరేణిలో గత 10ఏళ్లుగా విధులు నిర్వర్తిస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీగార్డులను తీసివేయాలని కుట్ర జరుగుతుందని, వారిని తీసేసి కుటుంబాలకు అన్యాయం చేయొద్దని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నబోయిన వెంకన్న సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెంకన్న మాట్లాడుతూ సింగరేణిలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్‌కు సంబంధించిన పాత టెండర్ (ఏ-1 రాయల్ సర్వీస్ సంస్థ) కాలపరిమితి ముగియడంతో, కొత్త టెండర్‌ను పిలిచారన్నారు. ఆర్‌బీఎస్ (రెడ్డి బ్రదర్స్) సర్వీసెస్ సంస్థకు టెండర్ రాగా, ఆర్‌బీఎస్ సర్వీసెస్ సంస్థ పాతవారిని తీసివేసి, కొత్తవారిని తీసుకునే కుట్ర చేస్తుందని మండిపడ్డారు. ఈ సమావేశంలో సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు, తదితరులు పాల్గొన్నారు.

కాటాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న నాగజ్యోతి, నాయకులు

పేదలకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వం

జడ్పీ మాజీ చైర్‌పర్సన్ నాగజ్యోతి

తాడ్వాయి, జూన్ 21 : రాష్ట్రంలో ప్రజాపాలన అధికారంలోకి వచ్చిందంటూ ఆర్భాటం చేసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు తీరని అన్యాయం చేస్తుందని జడ్పీ మాజీ చైర్ పర్సన్, నియోజకవర్గ ఇన్‌చార్జి నాగజ్యోతి అన్నారు. మండలంలోని కాటాపురంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పేరిట ములుగు జిల్లాలో కాంగ్రెస్ నాయకులు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని, వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. గత రెండు నెలల కాలంలో తాడ్వాయి తహసీల్దార్లుగా ఉన్న గిరిబాబు, మంజులలు అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీలను పట్టుకుని కార్యాలయానికి తరలించడంతో వారిని బదిలీ చేయించారని అన్నారు. అడవినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న ఆదివాసీల గుడిసెలను అక్రమంగా తొలిగించడంతోపాటు అడ్డుకున్న ఆదివాసీలపై కేసులు నమోదు చేయడం బాధాకరమని అన్నారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు మల్లయ్య, నాయకులు శ్రీనివాసరెడ్డి, మోహన్‌రావు, రమేశ్, నాగేశ్, లాలయ్య, లక్ష్మీనర్సు, తిరుపతి, సత్యం, రఫీక్, భిక్షపతి, చంద్రంచ గౌరమ్మ తదితరులున్నారు.

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అరెస్టు దుర్మార్గమైన చర్య

కేటీఆర్ సేన భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వీసం భరత్‌రెడ్డి

కృష్ణ కాలనీ/కన్నాయిగూడెం, జూన్ 21 : రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత విధానాలను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ ప్రజల తరపున నిరంతరం పోరాడుతున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని కేటీఆర్ సేన జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వీసం భరత్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ఎస్సీసెల్ కన్నాయిగూడెం మండల అధ్యక్షుడు మావురి వెంకటయ్య, పార్టీ విద్యార్థి విభాగం జిల్లా నాయకుడు దుర్గం రాజ్‌కుమార్ హెచ్చరించారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజాసేవ మరిచి ప్రశ్నించే గొంతుక పాడి కౌశిక్‌రెడ్డిని హైదారాబాద్ ఎయిర్‌పోర్టులో అక్రమ అరెస్టు చేయడం ప్రభుత్వ అరాచకాలకు నిదర్శనమన్నారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులకు కేసులు కొత్తేమీ కాదని, ఎన్ని కేసులు పెట్టినా ప్రజల తరపున నిలబడి ప్రభుత్వ తప్పిదాలను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూనే ఉంటామని హెచ్చరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తమ తప్పులు తెలుసుకొని బేషరతుగా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని విడుదల చేయాలని డిమండ్ చేశారు. లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు, ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో పోలయ్య, రవీందర్, రాజబాబు, నర్సింగరావు, నాగార్జున పాల్గొన్నారు.

కన్నాయిగూడెం : మాట్లాడుతున్న వెంకటయ్య

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ములుగు ఎస్పీ శబరీష్

తాడ్వాయి, జూన్ 21 : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ దేశాభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎస్పీ డాక్టర్ శబరీష్ అన్నారు. మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో గ్రామీణ ప్రాంతాల్లోని యువత నైపుణ్యాలను మెరుగపర్చేందుకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో శనివారం మండలస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. బహుమతుల ప్రదానం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఎస్పీ రవీందర్‌తో కలిసి హాజరైన ఎస్పీ యువతను ఉద్దేశించి మాట్లాడారు. యువతకు కావాల్సిన ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం పోలీసుశాఖ సహాయ సహకారాలు అందిస్తుందని, యువత చెడు వ్యవసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. కామారం(పీటీ) జట్టు మొదటిస్థానంలో నిలవగా గంగారం జట్టు రన్నరప్‌గా నిలిచింది. రెండు జట్లకు ఎస్పీ శబరీష్ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పస్రా సీఐ రవీందర్, ఎస్‌బీ సీఐ ములుగు శంకర్, ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి, ట్రైనీ ఎస్సై మధుకర్ పాల్గొన్నారు.

ధ్రువీకరణ పత్రాలు అందజేత

కృష్ణ కాలనీ, జూన్ 21 : భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌లో నూతనంగా డీటీపీ కోర్సు పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డిధ్రువీకరణ పత్రాలు అందజేశారు. విద్యార్థులు శిక్షణతో ఆగిపోకుండా స్వయం ఉపాధి పొందడానికి కృషి చేయాలన్నారు. ఏరియా ఎస్‌వోటు జీఎం కవీంద్ర, ఏరియా అధికార ప్రతినిధి మారుతి, జివిటిసి మేనేజర్ రామన్ పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలి

ములుగురూరల్, జూన్ 21 : సమాజానికి సవాల్‌గా మారిన మాదక ద్రవ్యాల నిర్మూలనకు అధికారులు కలిసి కట్టుగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్‌జీ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో మాదక ద్రవ్యాల నిర్మూలనపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు అధికారులు ప్రణాళికతో పనిచేయాలని అన్నారు. అనంతరం వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు.

బాలసదనాన్ని సందర్శించిన న్యాయమూర్తి

ములుగురూరల్, జూన్ 21 : మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ములుగులో కొనసాగుతున్న బాలసదనాన్ని సీనియర్ సివిల్ కోర్టు జడ్జి డీ కన్నయ్యలాల్ శనివారం సందర్శించారు. సదనంలో బాలలకు అందుతున్న సౌకర్యాలు, భోజనం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కోర్టు సిబ్బంది రఘు, బాలసదనం సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

గోవిందరావుపేట, జూన్ 21 : మండలంలోని పస్రా-మొద్దులగూడెం రహదారిలో శనివారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. తెలిసిన వివరాలు ఇలా ఉన్నాయి..

మంగపేట మండలకేంద్రానికి చెందిన ముగ్గురు యువకులు తాడ్వాయి మండలంలోని కొడిశలకుంట గ్రామంలో జరిగిన ఓ శుభకార్యానికి వెళ్లి పస్రాకు బైక్‌పై వస్తున్నారు. ఈ క్రమంలో పస్రా నుంచి గాంధీనగర్ గ్రామానికి చెందిన ఒకరు రోడ్డు మధ్యలోకి రావడంతో బైక్ ఢీకొట్టింది. ఈ క్రమంలో బైక్‌పై ముగ్గురుతో పాటు రోడ్డుపై నడుచుకుంటూ వచ్చిన వ్యక్తికి సైతం గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ములుగు ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు తెలిసింది.

వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

- **వన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి**
- **అధికారులతో సమీక్షలో కలెక్టర్ రాహుల్ శర్మ**

భూపాలపల్లి రూరల్, జూన్ 21 : వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించాలని కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. శనివారం ఐడీవోసీ కార్యాలయంలో సీజనల్ వ్యాధుల నియంత్రణ, వన మహోత్సవ ఏర్పాట్లతో పాటు పలు అంశాలపై కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో వేర్వేరుగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, ప్రజలకు అందుబాటులో ఉండేలా

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. హై రిస్క్ ప్రాంతాలను గుర్తించి వైద్య క్యాంపులు నిర్వహించాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటిస్తూ దోమల వ్యాప్తిని నివారించాలన్నారు. టీబీ విముక్తి కార్యక్రమంలో భాగంగా విస్తృతంగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ సంవత్సరం వన మహోత్సవంలో 28.77 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యాన్ని కేటాయించామన్నారు. లక్ష్య సాధనకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు జిల్లాలోని 12మండలాల్లో 1,12,740 మంది రైతుల ఖాతాల్లో రూ.127,18,31,253లను జమ చేశారని, రైతులు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆయా సమావేశాల్లో డీఎంహెచ్‌వో డాక్టర్ మధుసూదన్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షణ అధికారి డాక్టర్ నవీన్‌కుమార్, డీపీవో వీరభద్రయ్య, డీఆర్డీవో బాలకృష్ణ, జిల్లా అటవీ అధికారి నవీన్‌రెడ్డి, వ్యవసాయ అధికారి వీరూనాయక్, ఉద్యాన శాఖాధికారి సునీల్‌కుమార్, డీఎస్పీ సంపత్‌రావు, కేటీపీపీ, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్
WANTED
jobs Apply Now!
★ఉమ్మడి వరంగల్ జిల్లాలో 10th, ఇంటర్, డిగ్రీ పాసైనవారు అర్హులు. ఆకర్షణీయమైన జీతం రూం+భోజనం ఫ్రీ, ఇన్సెంటివ్స్ కలవు. సెల్: 7337378927, 7842425065.
NTW-337101
★ఎలాంటి విద్యార్హత లేకున్న